# అభివృద్ధికి పట్టం కట్టండి

## ఎన్నికల ప్రచారంలో ఎమ్మెల్యే మెతుకు ఆనంద్



వికారాబాద్ : మద్గుల్‌చిట్టంపల్లిలో బీఆర్‌ఎస్ శ్రేణుల ర్యాలీ

వికారాబాద్, నవంబర్ 24 : ఆలోచన చేసి అభివృద్ధి చేసేవారికి ఓటువేసి భారీ మెజార్టీతో గెలిపించాలని వికారాబాద్ బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ మెతుకు ఆనంద్ అన్నారు. శుక్రవారం ఆయన పట్టణంలోని మద్గుల్‌చిట్టంపల్లి, గుడుపల్లి, ఎన్నెపల్లి, రామయ్యగూడ కాలనీల్లో పార్టీ నాయకులతో కలిసి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కర్నాటక రాష్ట్రం వారు వచ్చి ఇక్కడ అభివృద్ధి చేస్తామంటే నమ్మేందుకు ప్రజలు సిద్ధంగా లేరన్నారు. ప్రజా ఆశీర్వాద సభలో వికారాబాద్ నియోజకవర్గంలోని దళితులందరికీ ఒకే విడతలో దళిత బంధు అమలు చేస్తామని సీఎం కేసీఆర్ వెల్లడించడం చాలా అదృష్టం అన్నారు. స్థానికుడైన తనను మరోసారి భారీ మెజార్టీతో గెలిపించుకుంటే మరింత అభివృద్ధి చేస్తానని తెలిపారు. డిగ్రీ కళాశాల, మెడికల్ కళాశాల, బ్రిడ్జి నిర్మాణానికి ప్రత్యేక నిధులు తీసుకొచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ పట్టణ అధ్యక్షుడు ప్రభాకర్‌రెడ్డి, పీఏసీఎస్ వైస్ చైర్మన్ పాండు, కౌన్సిలర్లు అనంత్‌రెడ్డి, గోపాల్, సంతోష, కృష్ణ, నాయకులు నర్సింహులు, శ్రీనివాస్, మల్లేశం, సురేశ్ పాల్గొన్నారు.

**మర్పల్లి:** కాంగ్రెస్ ఆరు గ్యారెంటీలను నమ్మి మోసపోవద్దని వారి మాటలను నమ్మిమో సపోతే 24 గంటలు ఉన్న కరెంటును మూడు గంటలు చేస్తారని ఎమ్మెల్యే మెతుకు ఆనంద్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మిషన్ భగీరథ పథకంతో ఇంటింటికీ నల్లా కనెక్షన్ ద్వారా నీటిని అందించడంతో సమస్య తీరిందన్నారు. తెలంగాణలో బీఆర్‌ఎస్ ప్రభుత్వం రైతులకు 24 గంటల కరెంటు అందిస్తుంటే పక్కన ఉన్న కర్ణాటలో కాంగ్రెస్ ప్రభుత్వం ఐదు గంటలు అందిస్తున్నదన్నారు. బీఆర్‌ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే రైతుల పెట్టుబడికి ఎకరాకు ఏడాదికి రూ.16 వేలకు పెంచనున్నట్లు తెలిపారు. అర్హులైన మహిళలందరికీ నెలకు రూ. మూడు వేల జీవన భృతి, ఆసరా పింఛన్లు రూ.5 వేలు, దివ్యాంగుల పింఛన్లను 6 వేలకు పెంచుతామన్నారు. తెల్ల రేషన్ కార్డు దారులకు సన్నబియ్యం సరఫరా, అర్హులైన పేద మహిళలకు నాలుగు వందలకే గ్యాస్ సిలిండర్, రైతుబీమా విధంగా తెల్ల రేషన్ కార్డుదారులకు ప్రభుత్వమే బీమా డబ్బులు చెల్లించి కేసీఆర్ బీమా రూ.5 లక్షలతో ప్రతిఇంటికి ధీమాగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ మధుకర్, ఎంపీపీ లలిత రమేశ్, వైస్ ఎంపీపీ మోహన్‌రెడ్డి, పీఏసీఎస్ మాజీ చైర్మన్ ప్రభాకర్‌గుప్తా, రైతుబంధు సమితి మండలాధ్యక్షుడు నాయబ్ గౌడ్, సర్పంచుల సంఘం మండలాధ్యక్షుడు శ్రీనివాస్, బీఆర్‌ఎస్ మండలాధ్యక్షుడు శ్రీకాంత్‌రెడ్డి, ఉపాధ్యక్షుడు అశోక్, ప్రధానకార్యదర్శి రావయ్య, సీనియర్ నాయకులు శంకర్‌రెడ్డి, నరేశ్‌గౌడ్, మాజీ ఎంపీటీసీలు మల్లేశం, అశోక్, మాజీ సర్పంచ్ దాసుగౌడ్, మాజీ ఉప సర్పంచ్ మహేందర్, సంజీవ్, మొగులయ్య, ప్రవీణ్ యాదవ్, ప్రకాశ్, సాయి, రామ్ లక్ష్మణ్, సుభాన్, నర్సింహులు, బలవంత్‌రెడ్డి ఆయా గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, గ్రామస్తులు పాల్గొన్నారు.



మర్పల్లి : పంచలింగాల్ ప్రచారంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే ఆనంద్



మర్పల్లి : పంచలింగాల్ బీఆర్‌ఎస్ నాయకులు, కార్యకర్తల ర్యాలీ

## ఊపందుకున్న ప్రచారం ..



తాండూరు: ప్రచారం చేస్తున్న ఎమ్మెల్యే రోహిత్‌రెడ్డి భార్య ఆర్తిరెడ్డి

తాండూరు, నవంబర్ 24: తాండూరు నియోజకవర్గంలో బీఆర్‌ఎస్ ఎన్నికల ప్రచారం ఊపందుకుంది. ఎమ్మెల్యే రోహిత్‌రెడ్డి భార్య ఆర్తిరెడ్డి, తల్లి ప్రమోదిని, తండ్రి విఠల్‌రెడ్డితో పాటు స్థానిక ప్రజా ప్రతినిధులు, గులాబీ శ్రేణులు ఇంటింటికీ వెళ్లి అభివృద్ధిని వివరిస్తూ బీఆర్‌ఎస్‌కు ఓటేసి రోహిత్ రెడ్డిని గెలిపించాలని కోరుతున్నారు. తొమ్మిదిన్నరేళ్లలో తాండూరు నియోజకవర్గంలో జరిగిన అభివృద్ధి, సంక్షేమమే ప్రధాన అస్త్రాలుగా ఎన్నికల ప్రచారంలో బీఆర్‌ఎస్ నేతలు జోరుగా ప్రచారం చేస్తున్నారు. ఉదయం నుంచి రాత్రి వరకు గులాబీ పార్టీ శ్రేణులు విస్తృతంగా ఎన్నికల ప్రచారం చేస్తున్నారు. ప్రతి గడపకూ మ్యానిఫెస్టోను చేరుస్తూ ఓట్లు అభ్యర్థిస్తున్నారు.

## ఎమ్మెల్యే మాతృమూర్తి ప్రచారం..



బషీరాబాద్, నవంబర్ 24 :మండల పరిధిలోని జీవన్గి, గంగ్వార్, క్యాద్గిరా, నవాంద్గీ, తదితర గ్రామాల్లో ఎమ్మెల్యే రోహిత్‌రెడ్డి తరపున ఆయన మాతృమూర్తి, వికారాబాద్ జడ్పీటీసీ ప్రమోదిని రెడ్డి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కారు గుర్తు ఓటెయ్యాలని కోరారు. కార్యక్రమంలో మహిళా అధ్యక్షురాలు శకుంతల, నాయకులు మాణిక్‌రెడ్డి, నర్సిరెడ్డి, నారాయణ్‌రెడ్డి, బస్సప్ప, దస్తయ్యగౌడ్, గోపాల్, మాధవరెడ్డి, శ్రీను ఉన్నారు.

## కాంగ్రెస్‌కు బుద్ధి చెప్పండి..



ధారూరు, నవంబర్ 24 : మరోసారి మోసం చేసేందుకు వస్తున్న కాంగ్రెస్ పార్టీకి ఓటుతో బుద్ధి చెప్పాలని వికారాబాద్ ఎమ్మెల్యే మెతుకు ఆనంద్ సతీమణి డాక్టర్ సబితా ఆనంద్ అన్నారు. శుక్రవారం ధారూరు మండల పరిధిలోని కొండాపూర్‌ఖుర్దు గ్రామంలో ఇంటింటికీ తిరిగి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ధారూరు జడ్పీటీసీ సుజాత వేణుగోపాల్ రెడ్డి, సంతోష్‌కుమార్, జైపాల్ రెడ్డి, రాజు, గ్రామ కమిటీ అధ్యక్షులు, కార్యదర్శులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్‌కు ఓటేస్తే గడ్డు కాలమే...

■ ఇందిరమ్మ రాజ్యం వస్తే చీకటి బతుకులే ■ అభివృద్ధి కొనసాగాలంటే కారుకే ఓటేయాలి ■ ఎమ్మెల్యే రోహిత్‌రెడ్డి



ప్రచారంలో మాట్లాడుతున్న బీఆర్‌ఎస్ అభ్యర్థి రోహిత్‌రెడ్డి

తాండూరు, నవంబర్ 24: పొరపాటున కాంగ్రెస్‌కు ఓటేస్తే గడ్డు కాలమే వస్తదని తాండూరు బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి రోహిత్‌రెడ్డి తెలిపారు. శుక్రవారం తాండూరు పట్టణంలో ఆయన ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇందిరమ్మ రాజ్యం వస్తే చీకటి బతుకులేనన్నారు. కాంగ్రెస్ వస్తే ధరణి తీసేసి భూమాతలో కాలం విధానం పెడుతామంటున్నారని... అలా చేస్తే రైతులు, కౌలుదారులకు కష్టాలే అని తెలిపారు. దళారుల రాజ్యం మళ్లీ వస్తుందన్నారు. కాంగ్రెస్‌కు ఓటేస్తే దళితబంధు, రైతుబంధు వంటి పథకాలు ఆగిపోతాయ్.. కరెంట్ కష్టాలు షురువైతాయ్...భూములకు భద్రత ఉండదని పేర్కొన్నారు. కాంగ్రెస్ పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ప్రజల గురించి నిత్యం ఆలోచించే సీఎం కేసీఆర్‌తోనే సంక్షేమం, అభివృద్ధి సాధ్యమవుతుం దన్నారు. తొమ్మిదిన్నర ఏండ్ల బీఆర్‌ఎస్ పాలనలో తాండూరు నియోజకవర్గంలో రూ.1672.49 కోట్లతో అభివృద్ధి, రూ.1648.12 కోట్లతో ప్రజా సంక్షేమ పథకాలు అమలు చేసినట్లు వెల్లడించారు. తాండూరు పక్కనే ఉన్న కాంగ్రెస్ పాలిత కర్ణాటక రాష్ట్రంలో ప్రజా సంక్షేమ పథకాలు లేవన్నారు. బీజేపీ పాలిత రాష్ట్రాల్లో ప్రజలు ఎంతో ఇబ్బందులకు గురవుతున్నారని గుర్తు చేశారు. బీఆర్‌ఎస్ ప్రభుత్వం మళ్లీ అధికారంలోకి రాగానే ఇప్పటి వరకు ఉన్న పథకాలతో పాటు కొత్తగా ఎకరానికి రూ.16 వేల రైతు బంధు, సౌభాగ్యలక్ష్మి పేరుతో పేద మహిళలకు రూ.3000, రూ.400లకే వంటగ్యాస్, ప్రతి కుటుంబానికి రూ.5 లక్షల బీమా సౌకర్యం, కేసీఆర్ ఆరోగ్యరక్ష ద్వారా వైద్య చికిత్సలకు రూ.15 లక్షలు, రేషన్‌పై సన్నబియ్యం, అర్హులైన వారికి రూ.5016 ఆసరా పెన్షన్లు, అగ్రవర్ణ పేదలకు గురుకులాలు, స్వశక్తి మహిళా గ్రూపులకు భవనాలతో పాటు పలు నూతన పథకాలను ప్రవేశపెడతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ స్వప్న, వైస్ చైర్‌పర్సన్ దీపానర్సింహులు, మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ వీణ, ఫ్లోర్‌లీడర్ శోభారాణి, పట్టణ అధ్యక్షుడు నయీం తదితరులున్నారు.



ఎమ్మెల్యే రోహిత్‌రెడ్డిని ఆశీర్వదిస్తున్న ప్రజలు

## రోహిత్‌రెడ్డిని గెలిపించండి..



పెద్దేముల్, నవంబర్ 24 : మండల పరిధిలోని ఆయా గ్రామాల్లో బీఆర్‌ఎస్ నాయకులు ఇంటింటికీ తిరిగి ప్రచారాన్ని నిర్వహించారు. బండపల్లిలో నిర్వహించిన ప్రచారంలో ప్రభుత్వ పథకాలను, బీఆర్‌ఎస్ మ్యానిఫెస్టోను ప్రజలకు వివరించారు. ఈ నెల 30న జరుగనున్న అసెంబ్లీ ఎన్నికల్లో రోహిత్‌రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించాలని ఓటర్లను కోరారు.